# తెలంగాణ రాష్ట్రము

# జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయము, మెదక్

**No.HRM/BFT/304/2018** తేది: 27-09-2019

కేంద్ర ప్రభుత్వ ఆదేశముల ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో పని కావాలని కోరే ప్రతి ఒక్కరికి పని కల్పించుటకుగాను, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో చేపట్టబడుతున్న పనుల నాణ్యతను మరియు పని దగ్గర పర్యవేక్షణను తగు రీతిలో పెంపొందించుటకు మెదక్ జిల్లాలో (10) బేర్ఫుట్ టెక్నిషియన్స్ (సాంకేతిక సహాయకులు) లను నియమించుట కొరకు అర్హత కల్గిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు కోరనైనది. వీటికి కావల్సిన అర్హత ఇతరత్రా వివరములు ఈ క్రింది విధంగా కలవు.

**అర్హత:**

1. అభ్యర్థుల కుటుంబం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకము యందు 2017-18, 2018-19 మరియు 2019-20 (నోటిఫికేషన్ జారీ చేయు తేది వరకు) సంవత్సరాలలో కనీసం ఒక రోజు పని చేసియుండాలి.
2. అభ్యర్థులు సివిల్ ఇంజనీరింగ్ లో డిప్లమా (పాలిటెక్నిక్) లేదా బి.ఇ / బి.టెక్ (సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
3. పాత మెదక్ జిల్లాలో నివాసముంటున్న అభ్యర్థులు అందరూ దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు.
4. ఇటీవల కాలంలో సాంకేతిక సహాయకుల నియామకం కొరకు దరఖాస్తు చేసుకొని యుండి క్రమ సంఖ్య 1, 2, 3 యందు సూచించిన అర్హతలు కల్గియున్న అభ్యర్థులు కూడా దీనికి అర్హులు. ఇట్టి అభ్యర్థులు ప్రత్యేకంగా మళ్ళీ దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు.

**ఎంపిక విధానం:**

అభ్యర్థులు నిర్దేశిత విద్యార్హతలు కలిగి ఉండాలి మరియు యస్.సి/యస్.టి అభ్యర్థులు మాత్రమే అర్హులు.

**నెలవారి పారితోషకం:**

కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారి మార్గదర్శకాల మేరకు ఎంపికైన అభ్యర్థులకు MGNREGS పథకము క్రింద మెటీరియల్ కాంపోనెంట్ యందు నైపుణ్యం కల్గిన కార్మికుడిగా పారితోషకం చెల్లించబడుతుంది.

**దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది:**

**తేది:30.09.2019 ఉదయం 10.00 గం.ల నుండి తేది:05.10.2019 సాయంత్రము 5.00 గంటల వరకు** (web site address https://medak.telangana.gov.in ) ఆన్ లైన్ ద్వారా సమర్పించిన దరఖాస్తులు స్వీకరించబడును మరియు సర్టిఫికేట్ల పరిశీలన.10.10.2019 న చేపట్టబడును.

**జత పర్చవలసిన సర్టిఫికెట్లు:**

1. సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు
2. కుల ధృవీకరణ (M R O చే జారీ చేయబడినది)
3. నివాస ధృవీకరణ (M R O చే జారీ చేయబడినది)
4. విద్యార్హతలు
5. కుటుంబ యాజమాని జాబ్ కార్డు

పూర్తి వివరాలకు సంప్రదించండి: HR-Manager, 7095507333

జిల్లా కలెక్టర్, (DPC, MGNREGS)
మెదక్ జిల్లా,